


7వ నివేదిక మే 16, 2026

# దేవుని కోసం జీవించడం

మేరీ-కెన్యా

ఈ కథ మునుపటి 13వ సబ్బాతు కానుకలకు సంబంధించినది, దీనిని క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు.

మేరీ, కెన్యాలో పుట్టుకతోనే చెవిటి బిడ్డగా జన్మించింది. ఆమె తల్లిదండ్రులు ఆమె చిన్నతనంలోనే మరణించారు మరియు దయగల మేనమామ ఆమెను పెంచారు.

మేరీకి చదువు చెప్పించాలని ఆమె మేనమామ కోరుకున్నారు. కానీ ఆ అమ్మాయి ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళినప్పుడు, ఉపాధ్యాయులు ఏమి చెబుతున్నారో ఆమెకు అర్థం కాలేదు. ఏమి జరుగుతుందో ఆమెకు అర్థం కాలేదు.

ఆమె మేనమామ చెవిటి పిల్లల కోసంవిద్యను బోధించే ఒక పాఠశాల కోసం చాలాసేపు వెతికాడు. అతను చాలా పాఠశాలలు కనుగొన్నాడు, కానీ వారు పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేశారు. అతను మొక్కజొన్న రైతు, మరియు అతను ఫీజు చెల్లించడానికి స్తోమత లేనివాడు. మేరీ మరియు మిగిలిన కుటుంబ సభ్యులకు ఆహారం పెట్టడం అతనికి కష్టంగా ఉంది.

మేరీకి ఏడు సంవత్సరాల వయసుఉన్నప్పుడు, ఆమె మేనమామ మేరీతో కలిసి క్యాంప్ మీటింగ్‌కు వెళ్లాడు. వారు అక్కడ ఉన్నప్పుడు, ఒక పాస్టర్ మేరీని చూసి, ఆమెను చెవిటి పిల్లల కోసం సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ బోర్డింగ్ స్కూల్‌కు పంపమని మేనమామ కు సలహా ఇచ్చాడు.. మామకు ఆ ఆలోచన నచ్చింది, కానీ అది ఒక కలలా ఆయనకు అనిపించింది. మ్వాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఫర్ డెఫ్ చిల్డ్రన్ వారు నివసించే ప్రాంతానికి చాలా దూరంలో

ఉన్నది. బస్సు ఛార్జీలు మరియు స్కూల్ ఫీజు  కోసం డబ్బు లేదు. అయితే, మేరీ చదువుకోవాలని ఆయన  కోరుకున్నాడు  కాబట్టి, అతను పాఠశాలకు వెళ్లడానికి బస్సు టిక్కెట్లు కొనడానికి తగినంత మొక్కజొన్న పంటను అమ్మాడు.

పాఠశాలలో, ప్రిన్సిపాల్ మేరీని స్కూల్ లో చేర్చుకొని స్కూల్ ఫీజు మరియు ఇతర ఖర్చుల గురించి చింతించవద్దని ఆమె మేనమామ కు చెప్పాడు. మేరీ  ఇతర బాలికలతో కలిసి ఉండే వసతి గృహాన్ని చూపించాడు.

మేరీ తన మేనమామ కు వీడ్కోలు చెప్పి, త్వరగా కొత్త జీవితంలోకి మునిగిపోయింది. ఆమె చెవిటి స్నేహితులను కలిగి ఉండటం ఇష్టపడింది. ప్రతిరోజూ తినడానికి తగినంత ఆహారం ఉండటం ఆమెకు ఇష్టం. ముఖ్యంగా దేవుని గురించి నేర్చుకోవడం ఆమెకు ఇష్టం. ప్రతి ఉదయం, ఒక ఉపాధ్యాయుడు తరగతులు ప్రారంభమయ్యే ముందు ఒక బైబిల్ వచనాన్ని చదివాడు. “దేవుడు ప్రపంచాన్ని ఎంతో ప్రేమించాడు, ఆయన తన అద్వితీయ కుమారుడిని ఇచ్చాడు, ఆయనను విశ్వసించే ప్రతి ఒక్కరూ నశించకుండా నిత్యజీవము పొందాలని” అని చెబుతున్న యోహాను 3:16 ను మరియ ప్రేమించింది.

ఆమె చదవడం నేర్చుకుంటున్నప్పుడు, ఆమె రోజువారీ బైబిల్ వచనాన్ని చదవడానికి అవకాశం ఇవ్వాలనుకుంది.“స్కూల్ ప్రిన్సిపాల్ తో “ ఈ రోజు నేను ఆ వచనాన్ని నన్ను చదవనివ్వండి” అని ఆమె చెప్పింది.మరియు ఆమె దానిని చదివింది.

ఒక సంవత్సరం గడిచింది. రెండు సంవత్సరాలు. మూడు సంవత్సరాలు. దేవుడు తనకు నమ్మకంగా ఉన్నాడని ఆమె చూసింది. ఆమె తన పాత జీవితాన్ని గురించి ఆలోచించి, దేవుడు తనకు విద్యను ఇస్తున్నాడని మరియు భవిష్యత్తు ఉందని అర్థం చేసుకుంది. ఆమె తన హృదయాన్ని యేసుకు ఇచ్చి బాప్తిస్మం తీసుకోవాలని నిర్ణయించుకుంది.

“నేను దేవుని కోసం జీవించబోతున్నాను,” అని ఆమె పాఠశాల ప్రిన్సిపాల్తో చెప్పింది. ఇప్పుడు, మేరీకి 13 సంవత్సరాలు. ఆమె పాఠశాలలో ఆరు సంవత్సరాలు చదువుకుంది మరియు ఆమె దేవుని కోసం జీవిస్తోంది. ఈ రోజుల్లో, ఆమె రోజువారీ బైబిల్ వచనం చదవడం తో పాటు ఇంకా అనేక కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొనుచున్నది. ఆమె పాఠశాల చర్చిలో లేదా సబ్బాతు రోజున ఇతర చర్చిలలో ప్రసంగాలు సిద్ధం చేస్తుంది మరియు ప్రకటిస్తుంది. త్వరలో ఒక రోజు తిరిగి వచ్చి తనను ప్రేమించే వారందరికీ యేసు గురించి ప్రకటించడానికి ఆమె ఇష్టపడుతుంది.

“నేను చెవిటిదానను అయినప్పటికీ, నేను యేసు మాట విన్నాను” అని ఆమె చెప్పింది.

2023లో సమర్పించిన 13వ సబ్బాతు కానుకలతో కొంత భాగం కెన్యాలో మ్వాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఫర్ డెఫ్ చిల్డ్రన్‌ను బాలురు మరియు బాలికల కోసం కొత్త వసతి గృహం మరియు ఆధునిక వంటగది మరియు భోజన ప్రాంతంతో కూడిన బహుళార్ధసాధక హాల్ను నిర్మించడానికి సహాయపడింది. గతంలో, పిల్లలు బహిరంగ మైదానంలో తిన్నారు మరియు వారి ఆహారాన్ని ఇనుప షీట్లతో నిర్మించిన తాత్కాలిక వంటగదిలో కట్టెల పొయ్యి మీద వండేవారు. మీ దాతృత్వానికి ధన్యవాదాలు, ఇది మ్వాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఫర్ డెఫ్ చిల్డ్రన్ మరియు అంతకు మించి పిల్లలతో యేసు ప్రేమను పంచుకోవడానికి సహాయపడుతుంది. ఈ త్రిమాసంలో మిషన్ ప్రాజెక్టులలో మరొక పాఠశాల, మెరిషో ఎడ్వెంట్ కమ్యూనిటీ నర్సరీ స్కూల్. ఇది కెన్యాలో పిల్లలకు దేవుని గురించి కూడా బోధిస్తుంది. ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు ధారాళంగా కానుకలు ఇచ్చినందుకు ధన్యవాదాలు.